క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నియామక పత్రాన్ని అందజేస్తున్న వీరేశం

భువనగిరి : శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేశం ఆధ్వర్యంలో గురువారం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా సింగనబోయిన సత్యనారాయణ యాదవ్, అధ్యక్షుడిగా మద్రి పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అవిశెట్టి పాండు, ఉపాధ్యక్షుడిగా గుండెబోయిన నర్సింహ, ఏర్పుల లింగస్వామి, సహాయ కార్యదర్శిగా దాసరి మల్లేష్, కోశాధికారి గోర్ల మల్లేష్, యువజన విభాగం అధ్యక్షులుగా కడారి ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కవిత, డోల్ దెబ్బ రాష్ట్ర కన్వీనర్ బెల్లి చంద్రశేఖర్, కౌన్సిలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి

రామన్నపేట : వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు ప్రజలు గుణపాఠం చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. గురువారం సిరిపురం గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేష్, మిర్యాల భాస్కర్, దోమలపల్లి నర్సింహ, అంబటి సురేందర్‌రెడ్డి, కూనూరు వెంకటేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లా రెడ్డి



నియామక పత్రం అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మాయిపల్లికి చెందిన జిట్టా మల్లారెడ్డిని నియమిస్తూ గురువారం డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మధు



వలిగొండ : యువజన కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని సుంకిశాలకు చెందిన ఈర్లపెల్లి మధును నియమిస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ గురువారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో వెలిమినేటి సురేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. గురువారం మండలంలోని తుక్కాపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం అమ్మి నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం, నరసింహ, తిరుమలేష్, లింగస్వామి, ధనమ్మ, కవిత పాల్గొన్నారు.

ఘనంగా గీతా పారిశ్రామిక సంఘం ఆవిర్భావ దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పందుల యాదగిరి, సత్తయ్య, యాదయ్య, చంద్రయ్య, అంజయ్య, మల్లేష్, విష్ణు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

చౌటుప్పల్ : మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు సుర్వి వెంకటేశం, వార్డు సభ్యురాలు సుర్వి చంద్రకళ గురువారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నందునే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

కుట్టుమిషన్లు పంపిణీ

రామన్నపేట : కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న కందుల లక్ష్మి, దండిగ శోభలకు హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే చాంద్ గురువారం కుట్టుమిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

బీఆర్‌ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి

మోత్కూరు : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప, దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల్లో గురువారం జరిగిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు మార్ హ్యాట్రిక్ విజయాన్ని అడ్డుకునే శక్తి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు లేదన్నారు. గాదరి కిశోర్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా చేయాలన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు పి.రమేష్, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ కె.సోంమల్లు, ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్, సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య, ఎంపీటీసీ సభ్యులు ఆకవరం లక్ష్మణాచారి, సాజిద్‌పాషా, విష్ణుమూర్తి, జోజప్ప, దేవసరి రాములు, గుండు యాదయ్య, గంగమల్లు, సోమయ్య, హఫ్రష్ జానీ, వీరయ్య, నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న కంచర్ల రామకృష్ణారెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి : బూడిద భిక్షమయ్యగౌడ్

బొమ్మలరామారం : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గొంగిడి సునీత గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారయణ, జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, వెంకటేష్‌గౌడ్, దామోదర్ గౌడ్, చంద్రమౌళి,జూపల్లి భరత్, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.



బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న భిక్షమయ్యగౌడ్

కాంగ్రెస్‌లో యువతకు ప్రాధాన్యం లేదు



మాట్లాడుతున్న చామల ఉదయ్ చందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: కాంగ్రెస్‌లో యువతకు ప్రాధాన్యం లేదని బీఆర్‌ఎస్ నేత చామల ఉదయ్ చందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. యువతకు ప్రాధాన్యం ఇస్తూ.. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నందునే బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఉన్న వారికి ప్రాధాన్యం ఉందని.. కష్టపడి పని చేసే కార్యకర్తలు, నాయకులకు చోటు ఉండదని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు శివరాత్రి నరేష్, శ్రీహరి, కూరేళ్ళ నరేష్‌గౌడ్, ఇనర్సిరెడ్డి, తునికి దినేష్‌రెడ్డి, రజినికాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంపత్, ప్రవీణ్ జై, ప్రదీప్, పంజాల మల్లేష్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, మణి పాల్గొన్నారు.

రైతులకు రశీదులు ఇవ్వాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ వెంకటేశ్వరరావు

మోత్కూరు : ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని ఆలేరు ఏడీఏ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహ స్వామి, బాలాజీ, శ్రీరామ ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులు, స్టాక్ రిజిష్టర్లు, ఇన్‌వాయిస్‌లు, స్టాక్ బుక్‌లను పరిశీలించారు. ఆయనవెంట మండల వ్యవసాయ అధికారి కల్యాణి స్వప్న, దుకాణ యజమానులు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, విశ్వనాథం తదితరులున్నారు.

గెలిపిస్తే ఆలేరును అభివృద్ధి చేసి చూపిస్తా

రాజాపేట: తనకు గెలిపిస్తే ఆలేరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు జూకంటి ప్రవీణ్‌కుమార్, నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, సిలివేరు బాలరాజుగౌడ్, ఇంజ నరేష్, బింగి బాలరాజు, బల్ల యాదేష్, బొంత సుధాకర్, బాలమల్లేశ్, వీరయ్య, బక్కులు, రంగ నరేష్, సత్యనారాయణ, షరీఫ్ పాల్గొన్నారు.



రాజాపేట : మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

కాంగ్రెస్‌తోనే ఆటో కార్మికులకు న్యాయం

యాదగిరిగుట్ట: కాంగ్రెస్‌తోనే ఆటో కార్మికులకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం ఆటో కార్మిక సంఘం నాయకులు బాకీ మొగులయ్య, గడ్డమీది దేవేందర్‌తో పాటు పలువురు ఆటో కార్మికులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండపైకి ఆటోలను బంద్ చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను రోడ్డున పడేసిందని విమర్శించారు. ఆటో కార్మికులు 600రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధకరమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆటోలను కొండపైకి నడిపిస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ , మంత్రులు వచ్చి ప్రచారం చేసిన గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్

ఆలేరురూరల్ : పేదల కోసం ఆలోచించే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం కౌన్సిలర్ గుత్త సమంతక కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎజాజ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, సాగర్‌రెడ్డి, వెంకటస్వామి, కూళ్ల నర్సింహులు, లోకేష్, సంతప్, అనిత, ఉప్పలయ్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి మోసపోవద్దు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి మోసపోవద్దని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం గుండాల మండలం మాసాన్‌పల్లికి చెందిన పాలడుగు యాదయ్య, నర్సయ్య, ఎర్ర శ్రవణ్, ఝెలిపెద్ది సాగర్‌రెడ్డి, ఆలేరు మండలం శారాజీపేటకు చెందిన దయ్యాల మురళి, క్లైం తిరుమలేష్, పుట్టల శేఖర్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలేరు అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి చేస్తామని దొంగ మాటలు చెబుతున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ప్రజా మేనిఫెస్టోతో ప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఖలీల్, మండల సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పాండరీ, సర్పంచ్ పద్మ పర్వతాలు, మాజీ ఏఎంపీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీధర్ గౌడ్, శ్రీనుగౌడ్, అశోక్, కంచి మహేందర్, బండ మహేందర్ పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే

ఆలేరురూరల్ : కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోయి బతుకులు ఆగమవుతాయని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రచ్చ రామ్ నర్సయ్య సర్పంచ్ బండ పద్మపర్వతాలు, ఉప సర్పంచ్ కంతి మహేందర్, మహేందర్, దూడల శ్రీధర్, శ్రీనివాస్, కెమిడి సిద్దేశ్వర్, ప్రశాంత్, సమ్మయ్య, శ్రీను, రామ్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలి

అడ్డగూడూరు : బీఆర్‌ఎస్ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బొడ్డుగూడెం, కంచనపల్లి, డి. రేపాక గ్రామాల్లో పార్టీ బూత్ స్థాయి ఇన్‌చార్జ్‌ల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య , పీఏసీఎస్ చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు ,మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్,పూలపల్లి జనార్దన్ రెడ్డి, కుకునురు వెంకట్‌రెడ్డి, వెంపల్ల నర్సిరెడ్డి, ఆనంతచారి, అంజయ్య ,రాజు,సైదులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మోటకొండూర్ : మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మెన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, పైళ్ల ఇందిర, బొట్ల యాదయ్య, ఎగ్గిడి కృష్ణ, ఎగ్గిడి బాలయ్య, బొట్ల మల్లేష్, శంకర్, బుగ్గ భాస్కర్, భూమండ్ల సుధీర్, ఎండీ బురాన్, వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్ : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి కాంగ్రెస్ టికెట్ పిడమర్తి రవికి ఇవ్వాలి

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్‌ను పిడమర్తి రవికి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు యేడే మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన ఉద్యమ నాయకుడు పిడమర్తి రవికి రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించినట్లయితే నియోజకవర్గంలో ఉన్న మాదిగలు అక్కున చేర్చుకుని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

గొంగిడి సునీతను విమర్శిస్తే సహించేది లేదు

బొమ్మలరామారం : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను విమర్శిస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో గురువారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశలలో వారు పాల్గొని మాట్లాడారు. ఆలేరు నియోజక వర్గంలో ప్రభుత్వ విప్ సునత చేపట్టిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఆమెపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు కార్యక్రమంలో నాయకులు మన్నె శ్రీధర్, ఈదుల కంటి రాజిరెడ్డి, సందెగల్ల పెద్దులు, ప్యారారం రాములు, సాయికుమార్, బండ శ్రీశైలం, సంగి అనిల్, బాల్ నర్సింహ, ఉపేందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



వలిగొండ : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి : పట్టణంలోని 27వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కోల్పుల అమరేందర్, కౌన్సిలర్ అజీమోద్దీన్, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని మల్లెపెల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సహదేవ్, పడమటి కిషన్, పల్లెర్ల నవీన్ ,గట్టు శివ, గొల్ల రిషి,పల్లెర్ల మనోజ్ ,రాకేష్, ఎమ్మె లింగస్వామి, దొంతరబోయిన నరేష్, ఎడవెల్లి శాంతికుమార్, పల్లెర్ల రామచంద్రు, బుంగమట్ల సుధాకర్, బల్గురు నరేష్ రెడ్డి, మన్నెం ప్రకాశ్ రెడ్డి, సుధాకర్ ,ఈతాప నరసింహ పాల్గొన్నారు.

బీర్ల అయిలయ్యను గెలిపించాలని ప్రచారం



ఆత్మకూరు(ఎం) : ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం): బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు దొంతరబోయిన భాస్కర్, పోతగాని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట, మల్లాపురం గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరిస్తూ బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కర్రె వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రవి కుమార్, వెంకటేష్, రాజు, ఉదయ్, హరీష్ పాల్గొన్నారు.



తుర్కపల్లి : కాంగ్రెస్ ప్రకటించిన స్కీంలను వివరిస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యం

తుర్కపల్లి: కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి సాధ్యమవుతుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రామోజీనాయక్ తండాలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీఈ స్కీంలను ఇంటింటికీ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీ మోహన్‌బాబు నాయక్, పంగా కిష్టయ్య, శివనాయక్, రాములునాయక్, ఓంకార్‌గౌడ్, చందర్‌నాయక్, రవినాయక్, రజేందర్‌నాయక్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలపై గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోగు శ్రీశైలం, మచ్చ మల్లారెడ్డి, కృష్ణ, పెద్దాపురం శ్రీశైలం, దయాకర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అసమర్థ పాలనతో ప్రజలకు ఇబ్బందులు



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : బీఆర్‌ఎస్ అసమర్థ పాలనతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్బీనగర్, హన్మాన్‌వాడ, సంజీవనగర్ కాలనీల్లో ఆయన పర్యటించి ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రజా సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌నాగిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ఏర్పుల శివ, గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజ్, శివప్రసాద్, శ్రీరామ్,నగేష్, రాము, నవీన్, వెంకటేష్, పట్నం కపిల్, చారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



మాట్లాడుతున్న దామోదర్ రెడ్డి

వలిగొండ : బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దుప్పెల్లిలో నిర్వహించిన సీపీఐ సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత ప్రలోభాలకు లొంగకుండా చైతన్యవంతులుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నరిగే యాదయ్య, బోడ సుదర్శన్, పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, సలిగంజి వీరస్వామి, ఏల్లంకి మహేష్, బలికే మొగులయ్య, బొడిగె సుదర్శన్, కట్ల యాదగిరి, సుద్దాల సాయికుమార్, చేగురి పాపయ్య, తాలూక యాదగిరి, కోయగూర రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

వలిగొండ : కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ బూత్ స్థాయి మండల ఇన్‌చార్జ్ కుంభం శ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ప్రొద్దటూరు, ఏదుళ్లగూడెం, మాందాపురం, నాతాళ్లగూడెం, అక్కంపల్లి, లింగరాజుపల్లి, లోతుకుంట, మొగిలిపాక, కేర్చిపెల్లి గ్రామాల్లోని బూత్ కమిటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, బెలిదె సునీత నాగేశ్వర్, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్ , బద్దం సంజీవ రెడ్డి,పల్లెర్ల సుధాకర్, కాసుల వెంకన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్ రెడ్డి

పాడి రైతుల ఆందోళన

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో గల ఓ కంపెనీకి చెందిన చిల్లింగ్ సెంటర్ ఎదుట గురువారం వివిధ మండలాలకు చెందిన పాడి రైతులు ఆందోళనకు దిగారు. చిల్లింగ్ సెంటర్‌ను మూసివేయనున్నారన్న సమాచారంతో చౌటుప్పల్, మునుగోడు, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం, గట్టుప్పల్ మండలాల రైతులు సెంటర్ వద్దకు చేరుకొని ధర్నా చేశారు. ఇంత కాలం తమ వద్ద పాలు కొనుగోలు చేస్తూ ఇప్పుడు అకస్మాత్తుగా ఎలా మూసివేస్తారని చిల్లింగ్ సెంటర్ నిర్వాహకులను ప్రశ్నించారు. కాగా రైతులతో ఉద్యోగులు చర్చలు జరిపారు. యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.



రైతులతో మాట్లాడుతున్న ఉద్యోగి

భక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలు, అభిషేకాలు

జిల్లావ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం అమ్మవారి వద్ద హోమాలు, అభిషేకాలు, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. వలిగొండ మండలకేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకోల్పిన దుర్గామాత వద్ద బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



మోత్కూరు : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు



వలిగొండ : పూజలు నిర్వహిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : పూజలో పాల్గొన్న భవానీ మాలధారులు

కళాశాలల్లో బతుకమ్మ సంబరాలు



భువనగిరి : గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



చౌటుప్పల్ : అరవిందో జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగురంగు పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాటెండెంట్ సింగనబోయిన మల్లేశం, వైస్ ప్రిన్సిపల్ మాటూరి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు వేణురెడ్డి, శ్రీకాంత్, శ్రవణ్‌కుమార్, స్టీపెన్, నవీన్, శంకర్, ప్రసన్న, మౌనిక, రమేష్, మధు పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని అరవిందో జూనియర్ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలను పేర్చి బతుకమ్మ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వలమల్ల రాజశేఖర్, ప్రిన్సిపల్ చిలువేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, అంజయ్య, రాములు, సీనప్ప, నాగలక్ష్మి, మహేష్, ప్రియాంక, సువర్ణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో..

భువనగిరి క్రైం : పట్టణ కేంద్రంలోని కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ శాఖల ఉద్యోగ సంఘం, భువనగిరి న్యాయవాదుల సంఘం, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మారుతీదేవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, మహిళా న్యాయవాదులు నాగేంద్రమ్మ, సంతోష, హరిప్రియ, వర్షిక, బిందు, నాగారం అంజయ్య, వెంకట్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న తనిఖీలు



రాజాపేట : తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బంది

ఆత్మకూరు(ఎం): ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు కప్రాయపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నెమిల క్రాసింగ్ వద్ద గురువారం పోలీస్‌లు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల నిబంధలను పాటించాలని ఎస్ఐ సుధాకర్ రెడ్డి అన్నారు.